
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 29.5
కనిష్ఠం 22.0
***
ANDHRAJYOTHY
నల్లగొండ
5
బుధవారం 2 అక్టోబరు 2024



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

కులపెద్దల తీరుతో దంపతుల
ఆత్మహత్యాయత్నం
- ఏ కార్యక్రమానికీ రానివ్వడం లేదనే మనస్తాపం ●7లో..
- హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న దంపతులు

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలలో..

- పాఠశాలలకు నేటి నుంచి సెలవులు
- కిక్కిరిసిన బస్టాండ్లు
- మార్కెట్‌లో పూల సందడి

నేడు ఎంగిలిపువ్వు బతుకమ్మ

తెలంగాణ సంస్కృతికి ప్రతి రూపంగా నిలిచే బతుకమ్మ వేడుకలు బుధవారం ప్రారంభంకానున్నాయి. ప్రకృతిని దేవతగా కొలుస్తూ సాగే ఈ వేడుకలు మహాలయ అమావాస్య నాడు ప్రారంభమై తొమ్మిది రోజులు కొనసాగనున్నాయి. గౌరమ్మను ఒక్కోరోజు ఒక్కో పేరుతో తీరొక్క పూలతో పూజించి మహిళలు బతుకమ్మల చుట్టూ ఆడిపాడనున్నారు. బతుకమ్మ సందర్భంగా మంగళవారం పట్టణంలో ప్రజలు పూల కొనుగోళ్లతో సందడి చేశారు. అదేవిధంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. అందుకు భక్తులు జిల్లా వ్యాప్తంగా మండపాలను సిద్ధం చేశారు. అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేయనున్నారు. ఈనెల 2 నుంచి 14వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. దీంతో మంగళవారం ఆయా పాఠశాలల్లో విద్యార్థినులు బతుకమ్మ ఆడి సంబరాలు చేసి ఇంటి బాటపట్టారు. దీంతో బస్టాండ్, ముఖ్య కూడళ్లలో రద్దీ కనిపించింది. బుధవారం ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు ఉండటంతో మహిళలు పుట్టింటికి పయనమయ్యారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆర్టీసీ అధికారులు వివిధ రూట్లలో అదనంగా బస్సులు నడిపారు. బస్సులన్నీ కిక్కిరిసి నడిచాయి.




నల్లగొండలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, టీచర్లు




నల్లగొండలోని ఓ పాఠశాలలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన


నల్లగొండలో కిక్కిరిసిన బస్టాండ్


మిర్యాలగూడలో యుజీడీ పనులు పూర్తికాక నిరుపయోగంగా ఉన్న వాటర్ సీవరేజ్ ప్లాంట్

కనుమరుగయ్యేనా?

- అమృత్-2 కింద ఉమ్మడి జిల్లాలో మూడు మునిసిపాలిటీలు
- యూజీడీలకు రూ.706.03కోట్లు మంజూరు
- నిధులు చాలక, కాంట్రాక్టర్ చేయక మూలనపడ్డ పనులు

మిర్యాలగూడ, అక్టోబరు 1: మంజూరైనా నిధులు చాలక, అదనపు నిధులు రాక, కాంట్రాక్టర్లు పనులు చేయక..ఏళ్ల తరబడి మునిసిపాలిటీల్లో అరకొరగా సాగిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఎట్టకేలకు ఊపందుకున్నాయి. పారిశ్రామికంగా పురోగమిస్తున్న మిర్యాలగూడ మునిసిపాలిటీలో పారిశుధ్యం, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు 2007లో యూజీడీ పనులు చేపట్టారు. అందుకు ప్రభుత్వం రూ.45.51 కోట్లు మంజూరు చేయగా, రాంకీ సంస్థ నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. ప్రతిపాదిత నిధులు సరిపోవడం లేదని సదరు సంస్థ పనులను మధ్యలోనే వదిలేయడంతో మరో సంస్థకు అప్పగించారు. 2014లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రెండోసారి టెండర్ పిలవగా కృషి ఇన్‌ఫ్రా టెండర్‌ను దక్కించుకుంది. రూ.33.1కోట్ల పనులకు ప్రభుత్వం అనుమతించినా బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంతో పనులు నత్తనడకన సాగుతూ వచ్చాయి. ఏళ్ల తరబడి పనులు చేపట్టకపోవడంతో తొలుత ఏర్పాటు చేసిన పైప్‌లైన్లలో బురద, చెత్త పేరుకుపోయి మరమ్మతులకూ సాధ్యపడనంతగా మారాయి. 17ఏళ్లుగా నత్తనడకన సాగిన యూజీడీ పనులకు కేంద్ర ప్రభుత్వం అమృత్-2 పథకంలో భాగంగా మిర్యాలగూడ, నల్లగొండ, సూర్యాపేట మునిసిపాలిటీలకు నిధులు విడుదల చేసింది.దీంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చురుకుగా సాగుతున్నాయి.


మిర్యాలగూడ సాయినగర్‌లో కొనసాగుతున్న పనులను పరిశీలిస్తున్న పబ్లిక్‌హెల్త్ అధికారులు

అమృత్-2లో పట్టణ ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



అమృత్-2లో పట్టణ ప్రజారోగ్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. ప్రజారోగ్యశాఖ ఆధ్వర్యంలో పూర్వ నల్లగొండ జిల్లాలో మూడు మునిసిపాలిటీలో చేపట్టిన యూజీడీ పనులు రెండేళ్లలో పూర్తయ్యేలా సాగుతున్నాయి. మునిసిపాలిటీలపై భారం పడకుండా ఐదేళ్ల పాటు ప్రజారోగ్యశాఖనే యూజీడీల నిర్వహణ చేపడుతుంది.

– కందుకూరి వెంకటేశ్వర్లు ఎస్ఈ, పబ్లిక్ హెల్త్

మిర్యాలగూడకు రూ.173.07కోట్లు

మిర్యాలగూడ మునిసిపాలిటీలో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు అమృత్-2లో రూ.173.7కోట్లు మంజూరయ్యాయి. గతంలో చేసిన పనులను అనుసంధానం చేస్తూ నూతనంగా పైప్ లైన్లు, ఛాంబర్లు, లింకులు, ఎస్టీపీల నిర్మాణ పనులు చేపడుతున్నారు. 26కిలోమీటర్ల మేర పూడిన పాత పైప్‌లైన్లు, 14,000 జంక్షన్‌లు, 91కిలోమీటర్ల పైప్‌లైన్ క్లీనింగ్, 2,300 మ్యాన్‌హోల్స్ మరమ్మతుల పనులు చేపడుతున్నారు. వీటితో పాటు 110 కిలోమీటర్ల కొత్త పైప్‌లైన్ నిర్మాణం, 4,400 మ్యాన్‌హోల్స్, 18,333 జంక్షన్ ఛాంబర్లు, వాటర్ సీవరేజ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు మురుగు కష్టాలు తొలగించేందుకు పనులు ముమ్మరం చేశారు.

నల్లగొండకు రూ.216.19కోట్లు, సూర్యాపేటకు రూ.316.77కోట్లు

నల్లగొండ పురపాలికలో రూ.216.19కోట్లతో 55 కిలోమీటర్ల పాత పైప్‌లైన్, 2,000 మ్యాన్‌హోల్స్, 96కిలోమీటర్ల పైప్‌లైన్ క్లీనింగ్ పనులతో పాటు 130కిలోమీటర్లు నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. 24,375 జంక్షన్ ఛాంబర్లు, 5,200 మ్యాన్‌హోల్స్, 3.8 ఎంఎల్‌డీ సామర్థ్యం ఉన్న ఎస్టీపీని నిర్మించనున్నారు. సూర్యాపేట మునిసిపాలిటీలో గతంలో టీయూఎఫ్ఐడీ పథకం కింద రూ.140కోట్లతో సొరంగ మురుగుకాల్వల నిర్మాణం చేపట్టగా, 50 శాతానికి పైగా పనులు పూర్తి చేసినట్లు సమాచారం. తిరిగి అమృత్ పథకం కింద రూ.316.77కోట్లు మంజూరు చేయడంతో 290కిలోమీటర్ల పొడవున పైప్‌లైన్ల నిర్మాణం, 11,600 మ్యాన్‌హోల్స్, 18,125 ఛాంబర్లు, 54,000 జంక్షన్ ఛాంబర్స్ ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ పనులను రెండేళ్లలో పూర్తిచేయాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలోని మూడు మునిపాలిటీల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను కేఎన్ఆర్ సంస్థ దక్కించుకొని గత నెలలో యూజీడీ నిర్మాణ పనులు ప్రారంభించింది.

వివాదాస్పదంగా మారిన ఇంప్లాంట్స్ టెండర్

నల్లగొండ, అక్టోబరు 1: జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఇంప్లాంట్స్ (ఎముకల్లో అమర్చే వైద్య పరికరాలు) టెండర్ల ప్రక్రియ వివాదాస్పదంగా మారింది. కాంట్రాక్టర్ల ఎంపికలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లెస్ వేసిన కాంట్రాక్టర్లను కాకుండా అత్యధికంగా కోట్ చేసిన వారికి టెండర్లు అప్పగించినట్లు ఆస్పత్రిలో చర్చ సాగుతోంది. ఇంప్లాంట్స్ సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు నిబంధనల మేరకు ఆస్పత్రికి 15కిలోమీటర్ల దూరంలో సొంత సంస్థ ఉండాలి. హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థకు ఈ టెండర్ దక్కేలా జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పనిచేసే కిందిస్థాయి అధికారి చక్రం తిప్పినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగానే ఇంప్లాంట్ సరఫరా చేసే కార్యాలయం ఉండటంతో పాటు జీఎస్టీ, ట్రేడ్ లైసెన్స్ ఉండాలన్నా నిబంధనలను పక్కనపెట్టి రాత్రికి రాత్రే ఆస్పత్రి సమీపంలో కార్యాలయం ఉన్నట్టు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించినట్టు తెలుస్తోంది. గతంలో కూడా ఇంప్లాంట్స్ సరఫరా బిల్లుల చెల్లింపుల విషయంలో కూడా వివాదాస్పదమైంది. నాణ్యతలేని పరికరాలు సరఫరా చేసినా బిల్లులు చెల్లించారనే ఆరోపణలు వచ్చాయి. తిరిగి మరొకసారి టెండర్లను లోపభూయిష్టంగా ఖరారు చేసినట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంప్లాంట్ల సరఫరాకు అధికారులు గత నెల 9న నోటిఫికేషన్ ఇచ్చి అదే నెల 13వ తేదీ వరకు టెండర్ల షెడ్యూల్‌ను ఇచ్చి, 17వరకు దాఖలు గడువు విధించారు. అయితే కేవలం మూడు సంస్థలు టెండర్లు వేశారు. ఇందులో రెండు సంస్థలు జిల్లా కేంద్రానికి చెందినవి కాగా, ఒకటి హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తోంది. టెండర్ నిబంధన మేరకు ఆస్పత్రికి 15కి.మీల దూరంలో ఉన్న సంస్థలు మాత్రమే పాల్గొనాలి. ఈ నిబంధనను అధికారులు ఉల్లంఘించారని, జిల్లా కేంద్రానికి చెందిన కాంట్రాక్టర్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు ఖరారు చేసిన విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని సదరు కాంట్రాక్టర్లు తెలిపారు.

డిజిటల్ కార్డు సర్వేకు బృందాలను ఏర్పాటు చేయాలి

కలెక్టర్ నారాయణరెడ్డి



నల్లగొండ టౌన్, అక్టోబరు 1: రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ పద్ధతిన అమలు చేయనున్న కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు సర్వే కోసం బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి మునిసిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం కలెక్టర్ స్థానిక జిల్లా అధికారులతో వీటిపై సమీక్షించారు. నిర్వహించారు. డిజిటల్ కార్డు సర్వే కోసం ప్రతీ మునిసిపాలిటీ, గ్రామపంచాయతీలో 150 కుటుంబాలకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 2న ఈ బృందాలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. శుక్రవారం నుంచి ఈ బృందాలు క్షేత్రస్థాయిలో సర్వే ప్రారంభించాలన్నారు. మునిసిపాలిటీల్లో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసి ఫోన్ నెంబర్లను పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. రానున్న 15రోజుల్లో ఈ సర్వే పూర్తయ్యేలా ఆర్డీవోలు సమన్వయం చేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించి నియోజకవర్గాల వారీగా వివరాలు సమర్పించాలన్నారు. లబ్ధిదారులను గుర్తించి దసరాకు వాటిని పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ఈ నెల 3న సమావేశం ఏర్పాటు చేయాలని, ఈ సమావేశానికి మిల్లర్లు, అధికారులను ఆహ్వానించాలన్నారు. ఆగస్టు 30 నుంచి గత నెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు చేపట్టేందుకు తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు టి.పూర్ణచంద్ర, జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పాటుపడాలి

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్
- పలు ప్రాంతాలను దత్తత తీసుకున్న పోలీస్ అధికారులు

నల్లగొండ క్రైం, అక్టోబరు 1: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పాటుపడాలని, అందుకు జిల్లా పోలీస్‌శాఖ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తోందని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని డీఎస్పీ శివరాంరెడ్డి, ఇతర అధికారులతో కలిసి ఎస్పీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల విలువైన ప్రాణాలు కాపాడేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. దత్తత మండలాల్లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను అధికారులు ప్రతీ వారం సందర్శించి ప్రమాదాల నివారణకు నివేదిక పంపడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటారన్నారు. అద్దంకి రోడ్డు, చర్లపల్లి బైపాస్ బ్లాక్ స్పాట్ వద్ద వేగ నియంత్రణ సూచికలు, స్టడ్స్, బ్లింకింగ్ లైట్లు, రేడియం స్టిక్కర్లు, సర్వీసు రోడ్లు, పాదచారుల రక్షణ గోడలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను ప్రారంభించామన్నారు. చెర్వుగట్టు వద్ద భక్తులు రోడ్డు దాటే క్రమంలో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎల్లారెడ్డిగూడెం, చెర్వు గట్టు, అన్నెపర్తి 12వ బెటాలియన్ వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు, నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతి, డీటీఆర్‌బీ రిటైర్డ్ సీఐ అంజయ్య, రోడ్డు సేఫ్టీ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.



అన్నెపర్తి వద్ద బ్లాక్ స్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

అధికారులు దత్తత తీసుకున్న మండలాలు

నల్లగొండ	ఎస్పీ శరత్‌చంద్ర పవార్
వేములపల్లి	అదనపు ఎస్పీ రాములునాయక్
కేతేపల్లి	నల్లగొండ డీఎస్పీ
మిర్యాలగూడ	మిర్యాలగూడ డీఎస్పీ
చింతపల్లి	దేవరకొండ డీఎస్పీ

వయోవృద్ధులు లేని సమాజం లేదు

అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర



నల్లగొండ టౌన్, అక్టోబరు 1: వయోవృద్ధులు లేని సమాజం ఉండదని అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఏటా పెద్దల దినోత్సవం జరుపుకున్నంత మాత్రాన సరిపోదని, వారికి సరైన విలువ, గౌరవాన్ని ఇచ్చినప్పుడే అది సార్థకం అవుతుందన్నారు. సమాజానికి వయోవృద్ధులు చేసిన సేవలను మరచిపోవద్దన్నారు. వయో వృద్ధుల సంక్షేమ చట్టం-2007 ప్రకారం జిల్లాలో 280 కేసులు నమోదయ్యాయని, వాటిని త్వరగా పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో వయోవృద్ధుల కమిటీల ఏర్పాటు, వారికి చికిత్స తదితర విషయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించిందన్నారు. అనంతరం పలువురు వయోవృద్ధులను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములునాయక్, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి, డీఆర్‌డీఏ అదనపు పీడీ శారద, వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.




అడుగుజాడలో నడవాలని..

నిత్యం స్మరించాలని

- జాతిపిత గాంధీ విగ్రహాల ఏర్పాటు
- నిజాం కాలం నుంచే విగ్రహాలు
- గాంధీ మార్గం వారికి అనుసరణీయం
- స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే గాంధీ విగ్రహాల ఏర్పాటు ●7లో..

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10,...
జిఎస్ఎమ్ - మలక్‌పేట 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30,...
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సిటీటౌన్ - మియాపూర్ ...

కారిడారం 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
...

MASS JATHARA



వరంగల్		
రాధిక ఎ/సి - వరంగల్	లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి	మనోజ్ - దేవరకొండ
జెమిని కాంప్లెక్స్ - వరంగల్	అన్నపూర్ణ - హుజూరాబాద్	శ్రీనివాస - చౌటుప్పల్
ఎస్2 ఎ/సి - వరంగల్	అన్నపూర్ణ 70 - జమ్మికుంట	అచ్చిరెడ్డి 70 - హాలియా
అమృత 70 - హన్మకొండ	శివరామకృష్ణ - వేములవాడ	వెంకటేశ్వర - తిరుమలగిరి
ASIAN శ్రీదేవి - హన్మకొండ	VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్	సుజన 70 - చిట్యాల
SVC సూర్య క.మం. - మహబూబాబాద్	శ్రీనివాస - చొప్పదండి	వెంకటేశ్వర - వలిగొండ
SVC దేవి 70 - జనగాం	రాజశ్రీ సినిమా - రాయికల్	లక్ష్మి - యాదగిరిగుట్ట
భవాని 70 - కాజీపేట్	**నిజామాబాద్**	లక్ష్మి 70ఎంఎం - మాల్
జయశ్రీ - నర్సంపేట్	లలిత మహల్ - నిజామాబాద్	వెంకటరమణ - నేరేడుచర్ల
ఊర్వశి - భూపాలపల్లి	SVC విజయ - నిజామాబాద్	MRR సాయిరాం - పోచంపల్లి
ASIAN రామకృష్ణ - తొర్రూర్	గీత - నిజామాబాద్	సత్యనారాయణ - చండూర్
లక్ష్మి ఎ/సి - మరిపెడ	PVR వేణు - నిజామాబాద్	పద్మావతి పి.పా - దామరచర్ల
తిరుమల ఎ/సి - ములుగు	PVR సినిమాస్ - ఆర్మూర్	తారా సినిమా - మోత్కూర్
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల	వి.శాంతి - కామారెడ్డి	**ఆదిలాబాద్**
సూర్య క.మం. - నెక్కొండ	వెంకటేశ్వర - బోధన్	ASIAN నటరాజ్ - ఆదిలాబాద్
తిరుమల 70 - పాలకుర్తి	మహేశ్వరి - బాన్సువాడ	SVC జెమిని - మంచిర్యాల
నారాయణ 70 - హసన్‌పర్తి	బృందావన్ - ఆర్మూర్	ASIAN శ్రీనివాస - మంచిర్యాల
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్	పరమేశ్వర - బిచుకుంద	తిరుమల - నిర్మల్
మోహన్ ఎ/సి - కె.సముద్రం	సుదర్శన్ - భీంగల్	బాలాజీ - బెల్లంపల్లి
జయ డీలక్స్ - పరకాల	వెంకటేశ్వర - పిట్లం	మహానంది - లక్సెట్టిపేట
భారతీయ - వర్ధన్నపేట్	లక్ష్మి 70 - ఎల్లారెడ్డి	రాఘవేంద్ర - జెన్నారం
శారద క.మం - కమలాపూర్	వెంకటేశ్వర - దర్పల్లి	శ్రీనివాస్ - చెన్నూర్
వెంకటేశ్వర - ఏటూరినగరం	రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్	పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్
ఖమ్మం	**మహబూబ్‌నగర్**	**మెదక్**
SVC శ్రీతిరుమల - ఖమ్మం	AMD తిరుమల - మహబూబ్‌నగర్	సినీమ్యాక్స్ 70 - మెదక్
వినోదా ఎ/సి - ఖమ్మం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	ASIAN బాలాజీ - సిద్దిపేట
సాయిరాం - ఖమ్మం	SVC రామకృష్ణ - షాద్‌నగర్	వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట
SVC పూర్ణ - కొత్తగూడెం	పరమేశ్వర - షాద్‌నగర్	సితార 70 - సంగారెడ్డి
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	శ్రీనివాస 70 - వనపర్తి	రుక్మిణి - సంగారెడ్డి
సాయిబాలాజీ - సత్తుపల్లి	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	నటరాజ్ - సంగారెడ్డి
వెంకటేశ్వర - పాల్వంచ	మనోహర్ - నారాయణపేట్	మహేశ్వరి - సదాశివపేట్
సత్యభాస్కర్ - మణుగూరు	శ్రీనివాస 70 - జడ్చర్ల	జ్యోతి - సదాశివపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీసాయిరాం - అచ్చంపేట్	మహేశ్వరి - జహీరాబాద్
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర	రవి 70 - నాగర్‌కర్నూలు	సంతోష్ ఎ/సి - గజ్వేల్
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట	పరమేశ్వరి - కొత్తకోట	సాయి డీలక్స్ - నర్సాపూర్
రఘు పి.పా - చెర్ల	పార్థసారథి - కల్వకుర్తి	వెంకటేశ్వర - నారాయణఖేడ్
వాసవి 70 - వైరా	శివసాయి ఎ/సి - ఐజా	వెంకటేశ్వర - తూప్రాన్
బాలాజీ - దమ్మపేట్	వెంకటరామ - మక్తల్	శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
శ్రీదుర్గ 70 - బోనకల్	వెంకటేశ్వర - పెబ్బేరు	**రంగారెడ్డి**
వెంకటరమణ - తల్లాడ	వెంకటేశ్వర - కొల్లాపూర్	SVC తిరుమల - ఆందూరు
లక్ష్మీనరసింహ - ఎన్కూర్	రాఘవేంద్ర - దేవరకద్ర	సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు	SVC వెంకటేశ్వర - ఆమనగల్	శ్రీ భవాని - పరిగి
సాయిబాలాజీ - నేలకొండపల్లి	శ్రీనివాస - కడ్తాల్	వెంకటేశ్వర - చేవెళ్ళ
కరీంనగర్	వనయాంబి - ముక్తిపాడ్	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
మమత - కరీంనగర్	**నల్గొండ**	**రాయచూర్**
సాయికృష్ణ - కరీంనగర్	SVC నటరాజ్ - నల్గొండ	పద్మనాభ - రాయచూర్
SVC ప్రతిమ - కరీంనగర్	వెంకటేశ్వర - నల్గొండ	పూర్ణిమ - రాయచూర్
శ్రీనివాస - కరీంనగర్	రాఘవ - మిర్యాలగూడ	మీరజ్ సినిమాస్ - రాయచూర్
శ్రీనివాస - గోదావరిఖని	వెంకటేశ్వర - మిర్యాలగూడ	చంద్రహాస్ - గంగావతి
బాలాజీ - జగిత్యాల	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	కూడలి సంగమేశ్వర - సింధనూర్
దుర్గ క.మం - జగిత్యాల	ASIAN శ్రీనివాస - కోదాడ	శివ 70 ఎ/సి - కొప్పల్
విమల్ ఎ/సి - సిరిసిల్ల	GHR కాంప్లెక్స్ - కోదాడ	లక్ష్మి 70ఎంఎం - కర్టగి
సంగీత ఎ/సి - పెద్దపల్లి	విష్ణురాం సినిమాస్ - కోదాడ	లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
లక్ష్మి ఎ/సి - కోరుట్ల	సవ్య ఎ/సి - సూర్యాపేట	భరత్ ఎ/సి - దేవదుర్గ
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్	ASIAN తిరుమల - సూర్యాపేట	విజయ్ ఎ/సి - మస్కి
SR శ్రీనివాస - మంథని	వసుంధర - భువనగిరి	S.A టాకీస్ - పొట్నల్
	వెంకటేశ్వర - నకిరేకల్	మారుతి ఎ/సి - కుస్టగి
	సాయిబాబా - హుజూర్‌నగర్	అపర్ణ 70 - మాన్వి
		ఎంపైర్ థియేటర్ - లింగ్‌సూర్
		నంది 70 - కనకగిరి

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30
వెంకటరమణపద్మావతి - కాచిగూడ (150-100/-50/-) 3.00pm
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తాళ్లూరి 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00
విశ్వేశ్వర ఇసిఐఎల్ - ఖైరతాబాద్ (235/- 175/- 150/- 50/-) 2.45pm
ప్రత్యూష - కాటెదాన్ 2.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10
జిఎస్ఎమ్ - మలక్‌పేట 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm
సినిమాస్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30
సినిమాస్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00
సిటీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
మంజీరా మాల్ - కూకట్‌పల్లి
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
...

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | జిఎస్ఎమ్ - మలక్‌పేట | సిటీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | నెక్లెస్ సత్య - కవాడిగూడ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | బిబిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR బిగ్‌బాజ్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | సైటీమాల్ - సనత్‌నగర్
PVR ప్రిజమ్‌మాల్ - గచ్చిబౌలి | సుధా - శాలిబండ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రిజమ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ...

BGM STUDIO RELEASE

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

అడుగుజాడలో నడవాలని.. నిత్యం స్మరించాలని



● స్వాతంత్య్రం సిద్ధించిన తొలినాళ్లలోనే గాంధీ విగ్రహాల ఏర్పాటు
● నిజాం కాలంలోనూ ఏర్పాటు
● గాంధీ మార్గం వారికి అనుసరణీయం

నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పలుగ్రామాల ప్రజలు స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుండి నడిపించిన మహాత్ముడు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీపై ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. రజాకారుల సమయంలోనూ, స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే గాంధీ, కస్తూర్బా విగ్రహాలను ఏర్పాటుచేసి ఆయన్ను స్మరించుకున్నారు. సత్యం, క్రమశిక్షణ, సన్మార్గంలో పయనించాలని గాంధీని మహాత్ముడిగా కొలుస్తూ భక్తిని చాటుకున్నారు. రజాకారుల పరిపాలన కొనసాగుతున్నా ధైర్యంతో గాంధీ విగ్రహం తమ కళ్లెదుట ఉండాలనే ఆకాంక్షతో భక్తితో ఏర్పాటుచేసుకున్నారు. మండలంలోని పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, వెలిమినేడు గ్రామాల్లో గాంధీ విగ్రహాలను ఏర్పాటుచేసుకుని జయంతి, వర్ధంతులు నిర్వహిస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

\- చిట్యాల రూరల్

గ్రామపంచాయతీ సమీపంలో ఏర్పాటు

వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని చిన్నరాములు 1982లో గాంధీ విగ్రహాన్ని గ్రామానికి బహూకరించారు. దీంతో గ్రామపంచాయతీ సమీపంలోని గ్రంథాలయం వద్ద ప్రత్యేకంగా దిమ్మెను ఏర్పాటు చేసి, అదే ఏడాది అక్టోబరు 21న అప్పటి కలెక్టర్ కే లక్ష్మీనారాయణతో విగ్రహావిష్కరణ చేయించారు. అప్పటినుంచి మహాత్మా గాంధీని స్మరించుకుంటూ గ్రామస్థులు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రజాకారుల కాలంలోనే గాంధీ విగ్రహం



రజాకారుల పాలన సమయంలో నాకు 18 ఏళ్లు. గ్రామానికి చెందిన కందిమళ్ళ జగ్గారెడ్డి, ఆకారపు భిక్షపతి కలిసి 1948-49 కాలంలో గాంధీ విగ్రహం ఏర్పాటుచేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రాథమికపాఠశాల భవనం అప్పట్లో పోలీస్‌స్టేషన్‌గా ఉండేది.దాని ఎదురుగా వారి ధ్దరూ పట్టుదలతో దిమ్మెను నిర్మించి గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. రజాకార్లు వారిని ఏమీ అనలేదు. ఆ రోజుల్లో గాంధీ విగ్రహానికి పూజలుచేసేవాళ్లం. అనంతరం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను చేస్తున్నాం.

\- మైల మాలేగాం, పెద్దకాపర్తి

భార్యాభర్తలు అన్యోన్యంగా ఉండాలని...



గ్రామానికి చెందిన పాశం సీతారెడ్డి కుమారుడు రాంరెడ్డి 1950లో రాంరెడ్డి మొదట గాంధీ విగ్రహం తీసుకురాగా మురళమ్మ తమతో పాటు గ్రామంలోని భార్యాభర్తలు అన్యోన్యంగా ఉండాలనే ఆకాంక్షతో కస్తూర్బా విగ్రహాన్ని కూడా తీసుకురావాలని కోరగా ఆమె విగ్రహాన్ని తెచ్చారు. వీటిని గ్రామకూడలిలో ఏర్పాటు చేశారు. ఊహ తెలిసేంత వరకు విద్యనభ్యసించే చిన్నారులు, యువకులు, పెద్దలు మహాత్ముని విగ్రహం ఎదుట చుట్టూ కూర్చుని భక్తి శ్రద్ధలతో ఎంతో ఇష్టంగా భజన చేసేవాళం.



\-గంగాపురం అంజయ్య, చిన్నకాపర్తి

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.148	220	250
సూర్యాపేట	రూ.145	210	240
నల్లగొండ	రూ.132	190	220

చికెన్ ధరలు

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	588.80 అడుగులు
టీఎంసీలు	308.4658
ఎడమకాల్వకు నీటి విడుదల	8,082
కుడికాల్వకు	10,120
విద్యుత్ కేంద్రం ద్వారా	29,435
సాగర్‌కు నీటి రాక	36,163
ఎస్‌ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	50,637 క్యూసెక్కులు

\- నాగార్జునసాగర్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	44.74 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	29,886
నీటి విడుదల	26,925

\- మేళ్లచెర్వు

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	643.80 అడుగులు
టీఎంసీలు	3.804
ఇన్‌ఫ్లో	1,665.05 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	1,665.01 క్యూసెక్కులు

\- కేతేపల్లి

క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు

భువనగిరి అర్బన్, అక్టోబరు 1: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, స్వామికి నిత్యపూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయ స్వామికి వేదమంత్రాలతో పంచామృతాభిషేకం చేసిన అర్చకులు సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ చేశారు. ప్రధానాలయంలోని స్వయంభువులను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణపర్వాలను పాంచరాత్రాగమశాస్త్రరీతిలో నిర్వహించారు. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి ముఖ మండపంలోని స్ఫటికమూర్తులకు నిత్యపూజలు, నిత్య రుద్రహవనం శైవగామ పద్ధతిలో కొనసాగాయి. 6,500మంది భక్తులు లక్ష్మీనృసింహుడిని దర్శించుకోగా, ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.8,51,829 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.



ఆంజనేయస్వామి ఆలయంలో హారతి ఇస్తున్న అర్చకుడు

కులపెద్దల తీరుతో దంపతుల ఆత్మహత్యాయత్నం

రామన్నపేట, అక్టోబరు 1: భూవివాదం పరిష్కారంపై కులపెద్దలు చెప్పిన మాట వినకపోవడంతో తమను ఏ కార్యక్రమానికీ రానివ్వడం లేదనే మనస్తాపంతో దంపతులు ఆత్మహత్యాయత్నం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో ఈ ఘటన జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మునిపంపులకు చెందిన సోదరులు కల్లూరి నర్సింహ, కల్లూరి రమేష్‌లు తండ్రి నుంచి తమకు సంక్రమించిన ఆరు ఎకరాల భూమిని చెరి మూడు ఎకరాలు పంచుకున్నారు. ఇద్దరూ కల్లుగీత పనులు చేసుకుంటూ, వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. భూమి పంపిణీ సక్రమంగా జరగలేదని, కొన్నిచోట్ల ఎగుడుదిగుడుగా ఉందని, కొలతలు సరిగా లేవని ఆరు నెలలుగా సోదరుల మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ విషయమై గ్రామంలో పలుమార్లు కులపెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టగా వారు సూచించిన పరిష్కారాన్ని తమ్ముడు రమేష్ అంగీకరించలేదు. అప్పటి నుంచి అన్నదమ్ముల మధ్య వివాదం కొనసాగుతోంది. గత నెల 26వ తేదీన గ్రామంలో జరిగిన బోనాల పండుగలో తమ కుల దేవతకు బోనాలు పెట్టకుండా కులపెద్దలు అడ్డుకున్నారని రమేష్ రామన్నపేట పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదుచేశాడు. తమ మాట విననందుకు క్షమాపణ చెప్పాలని కులపెద్దలు రమేష్‌కు తేల్చిచెప్పినా అందుకు నిరాకరించాడు. వరుస ఘటనలతో మనస్తాపానికి గురైన రమేష్, వసంత దంపతులు సోమవారం తమ వ్యవసాయ పొలం వద్ద పురుగు మందు తాగి, తమ పిల్లలను(ముగ్గురు కుమారులు) బాగా చూసుకోవాలని బంధువులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. గ్రామానికి చెందిన మామిళ్ల అశోక్, మామిడి పాండురెడ్డి, ఉడుతల శ్రీను, తాళ్లపల్లి దుర్గయ్య, తొలుపునూరి చంద్రశేఖర్, ఉయ్యాల నర్సింహ తదితరులు అవమానించటంతో మనస్తాపానికి గురైనట్లు చెప్పారు. కుటుంబ సభ్యులు వెంటనే పొలం వద్దకు వెళ్లి చూడగా, అపస్మారక స్థితిలో ఉండటంతో చికిత్స నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. డ్యూటీ డాక్టర్ ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి సమాచారాన్ని తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్‌ఐ మల్లయ్య తెలిపారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేష్, వసంత

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



శ్రీదేవిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 1: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని గాంధీపార్క్ ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కుర్రా శ్రీదేవి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కురువా తెలిపారు. 8వ తరగతి చదువుతున్న శ్రీదేవి నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేటలో ఇటీవల నిర్వహించిన అంతర్‌జిల్లా కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. దీంతో ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి హాస్టల్ గేమ్స్‌కు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవిని అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు ప్రవీణ్, రాంరెడ్డి, చారి, ఎలిషా, సలీమా, సలీమా తదితరులు పాల్గొన్నారు.

దసరాకు ప్రత్యేక బస్సు సర్వీసులు షురూ

నల్లగొండ, అక్టోబరు 1 : దసరా పండుగను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులను మంగళవారం నుంచి ప్రారంభించింది. హైదరాబాద్ నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వలు ప్రాంతాలకు ఈ బస్సులు ప్రయాణించనున్నాయి. ప్రత్యేకంగా 448 ప్రత్యేక బస్సులను ఈ నెల 16వ తేదీ వరకు నడపనున్నారు. మంగళవారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు, అదేవిధంగా తిరుగు ప్రయాణం కోసం 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఈ బస్సులను నడపనున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం అమలవుతున్న దృష్ట్యా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లను ఎక్కువసంఖ్యలో నడిపేందుకు ఏర్పాటుచేశారు. ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఆర్టీసీ ఈ నెల 11వ తేదీన 125 బస్సులను ఏర్పాటు చేసుకున్నారు. ఈ బస్సులు నల్లగొండ, నార్కట్‌పల్లి, మిర్యాలగూడ, కోదాడ, సూర్యాపేట డిపో నుంచి హైదరాబాద్ వరకు ప్రయాణికులను చేరవేస్తాయి. అదేవిధంగా దేవరకొండ డిపో నుంచి ఐఎస్ సదన్ వరకు, యాదగిరిగుట్ట డిపో నుంచి ఉప్పల్ క్రాస్ రోడ్డు వరకు బస్సులు నడుపనున్నారు. వీటితో పాటు నిత్యం ఆయా డిపోల నుంచి 516 సర్వీసులు యధావిధిగా ప్రయాణికులను గమ్యాలకు చేరవేస్తాయి.

ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏర్పాటు: ఆర్‌ఎం

బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆయా రూట్లల్లో బస్సులు నడుపుతామని నల్లగొండ ఆర్‌ఎం రాజశేఖర్ తెలిపారు. మొత్తం 639 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా అదనపు సర్వీసులు సైతం సిద్ధంగా ఉంచామన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కోసం కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్, హయత్‌నగర్ రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించనున్నట్లు ఆర్‌ఎం తెలిపారు.

బ్యాంకులను బురిడీ కొట్టించిన ముఠా అరెస్ట్

● ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముగ్గురి రిమాండ్

సూర్యాపేట క్రైం, అక్టోబరు 1 : సాంకేతిక పరిజ్ఞానంతో ఏటీఎంలలో నగదును చోరీ చేసే ఇద్దరు దొంగలను సూర్యాపేట జిల్లా కేంద్ర పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 8 వివిధ బ్యాంకులకు చెందిన ఏటీఎం కార్డులు, రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను సూర్యాపేట డీఎస్పీ జీ రవి మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేట పట్టణంలోని పోచంపల్లి బ్యాంకు ఏటీఎంలో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు సీసీ కెమెరాలు తొలగించి చోరీ చేసినట్లు బ్యాంకు అధికారులు సెప్టెంబరు 27న పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆ మేరకు కేసు విచారణలో భాగంగా బ్యాంకు ఏటీఎంతో పాటు బ్యాంకులోని సీసీ కెమెరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా ముగ్గురు యువకులు చోరీ చేసినట్లు గుర్తించి వారిని పట్టుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. అందులో భాగంగా మంగళవారం సూర్యాపేట పట్టణ పోలీసులు పట్టణంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గౌరవ్‌కుమార్‌యాదవ్, ఉదయభాను అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా పోచంపల్లి బ్యాంకు, డీబీఎస్ బ్యాంకుల ఏటీఎంలలో చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. నేరస్తుల నుంచి వివిధ బ్యాంకులకు చెందిన ఎనిమిది ఏటీఎం కార్డులు, రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. మరో నేరస్తుడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన విమల్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడన్నారు. సమావేశంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ జీ రాజశేఖర్, పట్టణ ఎస్‌ఐ బాల్నె కుశలవ, సిబ్బంది గోర్ల క్రిష్ణయ్య, గోదేశి కర్ణాకర్, జోగు సైదులు, చీకూరి మధు, సందీప్ ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

పాతటెక్నాలజీ ఏటీఎంలలో..

నిందితులు పాతటెక్నాలజీతో నడుస్తున్న ఏటీఎం కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటారు. నిందితులు వారి కుటుంబసభ్యులు, బంధువుల ఏటీఎంల కార్డులతో పాతటెక్నాలజీతో కూడిన ఏటీఎంలలో నగదును డ్రా చేస్తారు. ఆ సమయంలో ఏటీఎం మిషన్ వద్ద ఉంటే సీసీ కెమెరాలను తొలగిస్తారు. ఏటీఎం మిషన్ నుంచి నగదు బయటకు వచ్చే సమయంలో మిషన్‌కు ఉండే ఓ కేబుల్ వైర్‌ను తొలగిస్తారు. దీంతో నగదు బయటకు రాగానే తీసుకుంటారు. కానీ సంబంధిత ఖాతాదారుడికి నగదు రాలేదని ఏటీఎం మిషన్ మరమ్మతు అయిందని బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పరిశీలించిన బ్యాంకు అధికారులు ఏటీఎం మిషన్ మరమ్మతుకు గురికావడం గమనించి తిరిగి ఖాతాదారుడి ఖాతాలో నగదు జమచేస్తారు. దీంతో బ్యాంకులకు నష్టం జరుగుతోంది.

440 కిలోల బెల్లం పట్టివేత

హుజూర్‌నగర్, అక్టోబరు 1 : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అధికారులు మంగళవారం దాడులు చేశారు. మేళ్లచెర్వు మండలం కొత్తతండాకు చెందిన ఓర్సు వీరస్వామి, ఓర్సు మంగమ్మ బైక్‌పై నాలుగు లీటర్ల సారా తరతలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. అదేవిధంగా చింతలపాలెం మండలం యర్రకుంటతండాకు చెందిన వాంకుడోత్ రవి, వాంకుడోత్ నరేష్ ఓ వాహనంలో 440 కిలోల బెల్లం, ఐదు లీటర్ల సారా తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్‌ఐ దివ్య, రుక్మారెడ్డి, ధనుంజయ్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

బండరాళ్ల మధ్య తల చిక్కి కోడె మృతి

నార్కట్‌పల్లి, అక్టోబరు 1: మేతకు వెళ్లిన ఓ కోడె బండరాళ్ల మధ్య ఇరుక్కుని ఊపిరాడక మృతి చెందింది. మంగళవారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులో ఈ ఘటన జరిగింది. చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో గోశాలను నిర్వహిస్తున్నారు. భక్తులెవరైనా కోడె మొక్కులు ఉంటే కోరికలు నెరవేరగానే ఆవులను, కోడెలను దేవస్థానానికి అందజేస్తారు. ఇలా భక్తులు సమర్పించిన ఆవులు, కోడెలను చెర్వుగట్టు నుంచి నార్కట్‌పల్లికి వచ్చే దారిలో ఉన్న గోశాలలో సంరక్షిస్తున్నారు. దేవస్థానం అభివృద్ధిలో భాగంగా గుట్టపై చేపట్టిన కల్యాణ మండప విస్తరణ పనులతో వెలికితీసిన బండరాళ్లను దేవస్థానం భూమిలో పారబోశారు. రోజు మాదిరిగానే మేతకు వెళ్లిన ఓ కోడె బండరాళ్ల మధ్య తలపెట్టడంతో ఇరికింది. ఎవరూ గమనించకపోవడంతో ఊపిరాడక మృతి చెందింది. బండరాళ్ల మధ్య ఇరికి మృతిచెందిన కోడెను ఓ పశువుల కాపరి గుర్తించి, గోశాల బాధ్యులకు సమాచారం అందించాడు. ఎక్స్‌కవేటర్ సహాయంతో బండరాళ్లను తొలగించి అనంతరం ఖననం చేశారు.



బండరాళ్ల మధ్య చిక్కుకున్న కోడె(రౌండప్‌లో)

కారు ఢీ కొని తీవ్ర గాయాలు

నార్కట్‌పల్లి, అక్టోబరు 1 : నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలో కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గోపలాయపల్లికి చెందిన దండిగ యాదయ్య బస్టేజీ నుంచి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా చిట్యాల వైపు నుంచి నార్కట్‌పల్లి వైపునకు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో తలకు బలమైన గాయాలవడంతో చికిత్స నిమిత్తం నల్లగొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై బాధిత కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపారు.

వేధిస్తున్నాడనే ఇతరులతో కలిసి భర్త హత్య

డిండి, అక్టోబరు 1 : నల్లగొండ జిల్లా డిండి మండలం చెర్కుపల్లి శివారులో జరిగిన యువకుడి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. దేవరకొండ డీఎస్పీ గిరిబాబు మంగళవారం డిండి పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డిండి మండలం కామేపల్లికి చెందిన నకిరేకంటి అంజమ్మ, సాయిలుకు నలుగురు కుమార్తెలు. చిన్నకుమార్తె రమాదేవిని గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన శ్రీపతి జగదీష్(35) పదేళ్ల కిందట జగదీష్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. గత రెండేళ్లుగా భార్యాభర్తల మధ్య విభేదాలు వచ్చాయి. పలుమార్లు డిండి పోలీస్‌స్టేషన్‌లో వీరిద్దరికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా విడివిడిగా ఉంటున్నారు. జగదీష్ భార్య రమాదేవి తన ఇద్దరు కుమారులతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. జగదీష్ వరుసకు కుమార్తయ్యే బాలికను ఆరు నెలల కిందట బెదిరించి పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు బాలికను వెంటనే తమ గ్రామానికి తీసుకువచ్చారు. ఇది సరైన పద్ధతికాదని నచ్చజెప్పినా వినకుండా సెల్‌ఫోన్ గ్రూపుల్లో బాలికతో దిగిన ఫొటోలను జగదీష్ పోస్టు చేసి వేధిస్తున్నాడు. బాలిక తండ్రి హైదరాబాద్‌లోని అల్వాల్ పోలీసులకు జగదీష్‌పై ఫిర్యాదుచేశాడు. అక్కడి పోలీసులు జగదీష్‌పై కిడ్నాప్ కేసు నమోదు చేశారు. అయినా తీరుమార్చుకోకపోవడంతో జగదీష్‌పై భార్య రమాదేవి, సడ్డకుడు, అతడి, కుమారులు కక్ష పెంచుకున్నారు. హైదరాబాద్ అల్వాల్‌లో నివాసముంటున్న జగదీష్ ఇంటికి సెప్టెంబరు 27న ఉదయం ఆరు గంటలకు భార్య రమాదేవి, సడ్డకుడు కుటుంబసభ్యులతో కలిసివెళ్లారు. కులపెద్దల సమక్షంలో మాట్లాడుకుందామని చెప్పి జగదీష్‌ను కాళ్లు, చేతులు కట్టి అరవకుండా చున్నీతో నోరుకట్టారు. అద్దెకు తీసుకున్న కారులో దేవరకొండ మీదుగా చెర్కుపల్లి గ్రామ శివారులోకి చేరుకున్నారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో జగదీష్‌ను చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి బండరాయితో మోది హత్యచేశారు. సెప్టెంబరు 28న గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, సీఐ సురేష్ సంఘటనా స్థలాన్ని చేరుకొని సీసీ కెమెరాలు పరిశీలించి ఎస్‌ఐలు రాజు, సతీష్‌లతో బృందాన్ని ఏర్పాటుచేశారు. కామేపల్లి గ్రామంలో తలదాచుకున్న నిందితులను ప్రత్యేక బృందం అదుపులోకి తీసుకుని విచారించడంతో మిస్టరీ వీడిందన్నారు. 48 గంటల్లో ప్రత్యేక బృందం కేసు మిస్టరీని ఛేదించినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రత్యేక బృందంలో ఉన్న సీఐ సురేష్, డిండి ఎస్‌ఐ రాజు, చందంపేట, నేరేడుగొమ్ము ఎస్‌ఐలు సతీష్‌లు, డిండి కానిస్టేబుల్ హుస్సేన్, సైదమ్మ, హోంగార్డులు తిరుపతి, గణేష్‌లను ఎస్పీ అభినందించి, రివార్డు ప్రకటించినట్లు డీఎస్పీ గిరిబాబు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న దేవరకొండ డీఎస్పీ గిరిబాబు

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



శివపార్వతి(ఫైల్)

భూదాన్‌పోచంపల్లి, అక్టోబరు 1 : భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో జరిగింది. ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం మీనవల్లు గ్రామానికి చెందిన చల్లా శివపార్వతి(20) వారి అమ్మమ్మవాళ్ల ఇంటిలో ఉండి చదువుకుంది. ఆ సమయంలో బంధువైన కృష్ణప్రసాద్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమ వివాహానికి దారితీసింది. అక్కడ వివాహం చేసుకుని భూదాన్‌పోచంపల్లికి వచ్చి రక్షణ కల్పించాలని పోలీసులను శ్రయించారు. అయితే వారు భూదాన్‌పోచంపల్లిలోని రాజీవ్‌నగర్‌కాలనీలో నివాసముంటున్నారు. భర్త కృష్ణప్రసాద్ ఓ కిరాణ దుకాణంలో పని చేస్తున్నాడు. భార్యాభర్తలకు తరుచూ కుటుంబ కలహాలతో గొడవ పడుతున్నారని, ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన శివపార్వతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంగళవారం సాయంత్రం ఉరివేసుకుంది. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి సంఘటనాస్థలాన్ని చేరుకున్నారు. ఆర్‌ఐ వెంకట్‌రెడ్డితో పంచనామా నిర్వహించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. భర్త ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. కాగా, భార్య మూడు నెలల గర్భవతి. ఆమెకు మంగళవారం మధ్యాహ్నం భర్త స్థానిక ఆస్పత్రిలో చూపించినట్లు తెలిపారు. తర్వాత పనికి వెళ్లాడు. ఆ తర్వాత ఆమె బలవన్మరణానికి పాల్పడినట్లు ఆయన తెలిపారు.

రూ.లక్షకు రూ.వెయ్యి కమీషన్

రామగిరి, అక్టోబరు 1 : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను ఏర్పాటు చేసి బ్యాంకుల్లో రుణాలను మంజూరు చేస్తోంది. ప్రతి నెలా కొంతమొత్తాలను పొదుపు చేయిస్తోంది. అయితే ఆయా సంఘాలను నడిపించేందుకు ప్రభుత్వం ఆర్‌పీ(రిసోర్స్ పర్సన్)లకు గౌరవ వేతనం ఇస్తోంది. మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించేందుకు ఆర్‌పీల ద్వారా మెప్మా అధికారులు కృషి చేస్తుంటారు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు ఆర్‌పీలు సంఘాలకు రుణాలు మంజూరులో కమీషన్లు డిమాండ్ చేస్తున్నారు. రూ.లక్షకు రూ.1000 చొప్పున వసూలు చేస్తున్నారు. నల్లగొండ పట్టణంలో 48వార్డులకు 2,409 మహిళ సంఘాలున్నాయి. ఆయా సంఘాలను నడిపించేందుకు 66మంది ఆర్‌పీలు ఉన్నారు. గత ఏప్రిల్ నుంచి నేటివరకు 176 సంఘాలకు రూ.22కోట్ల రుణాలు మంజూరయ్యాయి.

బ్యాంకర్లకు సైతం ఇవ్వాలంటూ వసూళ్లు

మహిళా సంఘాలకు మంజూరైన రుణాల్లో రూ.లక్షకు రూ.1000చొప్పున కమీషన్ ఆర్‌పీలు వసూలు చేస్తున్నారు. అయితే ఈ కమీషన్‌లో మెప్మా సిబ్బందికి బ్యాంకర్లకు వాటా ఇస్తున్నామని ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఒక్కో సంఘంలో 10మంది సభ్యులు ఉంటారు. ఒక్కో సభ్యురాలు వద్ద రూ.1000చొప్పున ఒక్క సంఘానికి రూ.10వేల చొప్పున వసూలు చేస్తున్నారు. కొంతమంది మెప్మా సిబ్బందే కమీషన్ వసూలు చేయాలని ఆర్డర్ వేస్తున్నట్లు సమాచారం. ఇటీవల మంజూరైన రూ.22కోట్లలో భారీగా కమీషన్ ముట్టజెప్పినట్లు సమాచారం. ఒక వేళ ఎవరైనా ఎందుకివ్వాలని ప్రశ్నిస్తే ఇది ఆనవాయితీ ఇష్టమైతే ఉండు లేకపోతే వెళ్లివపోవచ్చంటూ తెగేసి చెబుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా గతేడాది పాతబస్తీలో ఓ ఆర్‌పీ అవినీతి, అక్రమాల వెలుగచూడటంతో మునిసిపల్ కమిషనర్ రమణాచారి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. అయినా ఆర్‌పీల్లో మార్పురాలేదంటున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం: కరుణాకర్, మెప్మా పీడీ, నల్లగొండ

మహిళా సంఘాల్లో ఆర్‌పీలు, మెప్మా సిబ్బంది కమీషన్ తీసుకొని రుణాలు ఇప్పిస్తున్నట్లు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. మహిళలు రూ.1000కదా అని మనకెందులే అని వెనకాడొద్దు. ఆరోపణల నేపథ్యంలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం.

అశ్రునయనాల మధ్య యువకుల అంత్యక్రియలు

స్నేహితుడితో కలిసి కారు కొనేందుకు వెళ్లి సూర్యాపేట జిల్లా చిలుకూరు సమీపంలో సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో మృత్యువాతపడిన ముగ్గురు యువకుల అంత్యక్రియలు మంగళవారం సాయంత్రం అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. యువకుల మృతితో ఆయా గ్రామాల్లో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థుల రోదనలు మిన్నంటాయి.

మాడ్గులపల్లి / వేములపల్లి, అక్టోబరు 1: రోడ్డు ప్రమాదంలో ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయి నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూరు గ్రామానికి చెందిన అవిరెండ్ల శ్రీకాంత్(21) కన్నీరుమున్నీరైంది. అవిరెండ్ల ఉప్పలయ్య, మరియమ్మలకు ఇద్దరు సంతానం. కాగా వీరిలో కుమార్తె ఐదేళ్ల వయస్సులో అనారోగ్యంతో మృతి చెందగా, కుమారుడు శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. శ్రీకాంత్ 10వ తరగతి పూర్తి చేసుకుని తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు. గుంటిపల్లి అన్నారం గ్రామానికి చెందిన దినేష్(22) ఆగామోత్కూర్‌లో స్వీట్ బేకరీ నిర్వహిస్తూ తల్లితో కలిసి గ్రామంలో నివసిస్తున్నాడు. దినేష్, శ్రీకాంత్‌లు ఇద్దరు స్నేహితులు కాగా దినేష్ కారు కొనేందుకు కోదాడకు వెళ్దామని శ్రీకాంత్‌కు చెప్పడంతో వంశీతో కలిసి ముగ్గురు కలిసి ఒకే బైక్‌పై వెళ్లగా రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. చేతికందిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడంతో తల్లిదండ్రులు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. కోదాడలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని గ్రామానికి తీసుకురావడంతో కుటుంబసభ్యులు, బంధువుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సాయంత్రం అంత్యక్రియలు పూర్తిచేశారు.



మృతులు శ్రీకాంత్, దినేష్, వంశీ(ఫైల్‌ఫొటోలు)

మొల్కపట్నంలో

వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన వల్లపుదాసు భాస్కర్, వెంకటమ్మ దంపతుల ఏకైక కుమారుడు వంశీ(22) ఇంటర్ పూర్తిచేసి, తండ్రికి చేదోడుగా ఉంటున్నాడు. ఇతడికి మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్‌తో మొల్కపట్నంలో వంశీ చదువుకున్న సమయంలో స్నేహితులయ్యారు. ఈ క్రమంలో శ్రీకాంత్ కోసం ఆయన స్నేహితుల వెంట వెళ్లి మృత్యువాత పడ్డాడు. కాగా వంశీకి ఇద్దరు చెల్లెలు ఉన్నారు. కూలీనాలీ చేసుకుంటున్న తల్లిదండ్రులకు వంశీ అండగా ఉన్నాడు. మంగళవారం సాయంత్రం భారీగా తరలివచ్చిన గ్రామస్థులు వంశీ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బంధువులు, గ్రామస్థుల రోదనలు అందరినీ కదిలించాయి.

ప్రాజెక్టులు పూర్తిచేసి సాగునీరు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు నారి ఐలయ్య

దేవరకొండ, అక్టోబరు 1: డిండి ఎత్తిపోతల, ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టులు పూర్తి చేసి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్టీ పట్టణశాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు సాగు, తాగునీరులేక ఫ్లోరైడ్ సమస్యతో రైతులు, ప్రజలు ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఫ్లోరైడ్ సమస్య కారణంగా అనారోగ్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి పూర్తిచేసి సాగునీరు అందించాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య, బిజిలి లింగయ్య, యాదగిరి, నాగరాజు, బుడిగ వెంకటేష్, అంజి, గోపయ్య పాల్గొన్నారు.

'కవులు, కళాకారులను ప్రోత్సహించాలి'

దేవరకొండ, అక్టోబరు 1: కవులు, కళాకారులను ప్రోత్సహించాలని దేవరకొండ మునగాల కొండల్‌రావు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవినాయక్ అన్నారు. కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్న కోటేష్ రచించిన 'తెలుగు సాహితీ సుగంధం' అనే పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులకు తెలుగు పోటీ పరీక్షలకు తెలుగు సాహితీ పుస్తకం ఉపయోగప డుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లింగారెడ్డి, డాక్టర్ మకట్‌లాల్, డాక్టర్ రాజరాం, ప్రభాకర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లలో వందేళ్ల అభివృద్ధి : బీజేపీ

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 1: బీజేపీ దేశాన్ని పాలించిన పదేళ్లలో వందేళ్ల అభివృద్ధి సాధించిందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల రవీంద ర్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాదినేని శ్రీనివాసరావుతో కలిసి హాజరయ్యారు. పేదరిక నిర్మూలన, జాతీయ రహదారుల అభివృద్ధి ఆర్థిక పురోగతి సాధించిందన్నారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించి అవినీతి నిర్మూలన చేసిన ఘనత ప్రధాని మోదీదేనన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, కనపర్తి సత్యప్రసాద్, చిల్లంచర్ల అభి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, బండారు ప్రసాద్, సీతారాంరెడ్డి, అశోక్‌రెడ్డి, సరిత, జానాబాయి, గిరి, మణిలాల్, సోములు, రమణ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి



రోగులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబరు 1: ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. స్థానిక ఏరియా ఆస్పత్రిని ఆయన మంగళవారం సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం అధిక సంఖ్యలో రోగులు ఏరియా ఆసుపత్రికి వస్తున్నారని, మెరుగైన సేవల కోసం డాక్టర్లు, నర్సుల పోస్టులు భర్తీచేయాలని కోరారు. కిడ్నీ రోగుల కోసం డయాలసిస్ మిషన్ల సంఖ్య పెంచాలన్నారు. రోగులకు ఇచ్చే భోజనం, మంచినీటి విషయంలో నాణ్యత పాటించాలన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు తరుచుగా నిర్వహించి రోగుల అవసరాల మేరకు వైద్యసౌకర్యాలను మెరుగు పర్చాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, గౌతంరెడ్డి, లక్ష్మీనారాయణ, వినోద్‌నాయక్ పాల్గొన్నారు.

'స్వచ్ఛ మిర్యాలగూడ'లో భాగస్వాములు కావాలి

మిర్యాలగూడ, అక్టోబరు 1: గాంధీ జయంతిని పురస్కరించుకుని చేపడుతున్న స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా ఆయన కలలుగన్న స్వచ్ఛత వైపు పట్టణాన్ని తీర్చి దిద్దుకోవాల న్నారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయల మార్కెట్, డాక్టర్స్ కాలనీలలో బుధవారం నిర్వహించనున్న స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, అన్ని పార్టీల నాయకులు పాల్గొనాలని కోరారు.

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో విఫలం

చిట్యాల, అక్టోబరు 1: నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రవణ్‌కుమార్ విమర్శించారు. పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు మం గళవారం వినతిపత్రం అందజేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడి బతకు భారంగా మారిందన్నారు. కొందరు వ్యాపారులు సరుకులను బ్లాక్ మార్కెట్ తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. అధికా రులు సమీక్ష నిర్వహించి ధరలు నియంత్రించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ. అక్బర్, షరీఫ్, దేశగోని బాలరాజు, రావుల చినవెంకన్న పాల్గొన్నారు.

అమృతరెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం

నల్లగొండ రూరల్, అక్టోబరు 1: రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందిన దేప అమృతరెడ్డి కుటుంబాన్ని ఆదు కుంటామని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండ లంలోని దోమలపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దేప అమృతరెడ్డి రెండు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలో ఉండి ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సోమవారం రాత్రి మృతిచెందారు. అమృతరెడ్డి మృతదేహానికి మంగళవారం భూపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు కటికం సత్తయ్యగౌడ్, నల్లగొండ మునిసిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నాయకులు దేప వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య, వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, కరీం పాషా పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



ఆస్పత్రిలో రక్తదానం చేస్తున్న యువకులు

నల్లగొండ, అక్టోబరు 1: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి, ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ అన్నారు. జాతీయ రక్తదాన దినం సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. యువకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రమీల, సంధ్య, సుధాకర్, సంపతయ్య, లింగస్వామి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

గుర్రంపోడు, అక్టోబరు 1: యూటీఎఫ్‌తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మదు సైదులు అన్నారు. మండలంలోని పిట్టలగూడ మైనార్టీ జూనియర్ కళాశాలలో మంగళవారం యూటీఎఫ్ సభ్యత్వాలు నమోదు చేయించారు. గురుకుల పనివేళల మార్పు కోసం సంఘం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారుక్, రామకృష్ణ, వేణుగోపాల్, దస్తగిరి, నరసింహ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మర్రిగూడ, అక్టోబరు 1: విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. వీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎర్రగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం చేరాలంటే కష్టపడి చదవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మాలతి, ఉపాధ్యాయులు మూర్తి శ్రీనివాస్‌రెడ్డి, ఉదయశ్రీ జ్యోతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురం



నల్లగొండలోని శస్త్ర పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



పీఏపల్లి : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



శాలిగౌరారంలో పాల్గొన్న విద్యార్థులు



చింతపల్లిలో..

(ఆంధ్రజ్యోతి- న్యూస్‌నెట్ వర్క్)

దసరా ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వరుస క్రమంలో లయబద్ధంగా తిరుగుతూ ఆటపాటలతో లగడిపారు. బతుకమ్మల చుట్టూ ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను సాంప్రదాయబద్ధంగా సమీపంలోని చెరువులు, కుంటలకు తరలించి నీటిలో వదిలారు. బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నల్లగొండలోని పట్టణం ఆర్టీసీ కాలనీలో గల శస్త్ర పాఠశాలలో బతుకమ్మ, దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి పండగ నేపథ్యం గల సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని చిన్నారులు అలరించారు. విద్యార్థినిలు బతుకమ్మ పాటలకు కోలాటం, నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే పూల పండగ అని, మన పూర్వీకులు ఇచ్చిన సంస్కృతీ సంప్రదాయాలను పాటించాలనిన్నారు.



నల్లగొండలోని బోయవాడ పాఠశాలలో...



తిరుమలగిరి సాగర్‌లో...



పెద్దవూర : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



నల్లగొండలోని భారత్‌భవిత స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు



హాలియా : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

పురుగు మందులు మోతాదులో వాడాలి

కేతేపల్లి, అక్టోబరు 1: పంటల్లో చీడపీడల నివారణకు నిర్ణీత మోతాదులో క్రిమిసంహారక మందులు వాడాలని మండల వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం రైతులకు సూచించారు. కేతేపల్లిలోని రైతు వేదికలో మంగళవారం రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో మాట్లాడారు. పురుగు మందుల కొనుగోలులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంటలపై నిర్ణీత మోతాదుకు మించి పురుగు మందులు వాడితే మందు వృథా కావడంతో పాటు ఆయా మందుల అవశేషాలు పంటలపై మిగిలి పంట నాణ్యత తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బాలరాజు, నాగరాజు, ఉమేష్ పాల్గొన్నారు.



కేతేపల్లిలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి పురుషోత్తం

మాడ్గులపల్లి: రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలో డ్రాగన్ ఫ్రూట్, శ్రీగంధం సాగు చేసి అధిక లాభాలు గడించవచ్చని డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ అగ్రి ఇన్‌పుట్స్ డీలర్స్ ఫెసిలిటేటర్ టి. కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని చంద్ర వ్యవసాయ క్షేత్రంలో డిప్లొమా కోర్సు డీలర్లకు, రైతులకు అవగాహన కల్పించారు. చంద్ర వ్యవసాయ క్షేత్రంలో తండు సైదులు సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్స్, శ్రీగంధం, మామిడి, బత్తాయి తోటల వివరాలను వారికి వివరించి సాగుపై అవగాహన కల్పించారు. ఈ పంటలసాగు వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు గడించవచ్చని ఆయన పేర్కొన్నారు.

జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం : సీపీఎం

చిట్యాలరూరల్, అక్టోబరు 1: జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నించడం రాజ్యాంగ విరుద్ధమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. మండలంలోని వెలిమినేడులో మంగళవారం జరిగిన పార్టీ గ్రామశాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే యోచన రాష్ట్రాల్లోని ప్రభుత్వాల హక్కులను హరించడమేనన్నారు. జమిలీ ఎన్నికలకు సీపీఎం వ్యతిరేకమని, ఆయా రాష్ట్రాల హక్కులకు గౌరవించడం కేంద్రానికున్న బాధ్యత అని అన్నారు. సీపీఎం సీనియర్ నాయకుడు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతుల రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో రైతుల రుణాలు మాఫీ కాకున్నా కూడా తాము రుణ మాఫీ చేశామని గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించారు. నెలికంటి నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, జిట్ట సరోజ, అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, దేశబోయిన సరస్వతి, అరూరి శంబయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి, మామిడి రాములు పాల్గొన్నారు.



చిట్యాల: సీపీఎంలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న నాయకులు

కేతేపల్లి: దేశంలో పేదరికం, నిరుద్యోగ సమస్యల నిర్మూలనకు కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్నాయాలని సీపీఎం సీనియర్ నాయకుడు బోళ్ళ నర్సింహ్మారెడ్డి అన్నారు. మండలంలోని కొప్పోలు గ్రామంలో మంగళవారం జరిగిన పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు బోళ్ళ జానకమ్మ, ఎల్. రాజు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులను గౌరవించాలి

దేవరకొండ, అక్టోబరు 1: వయో వృద్ధులకు సరైన విలువ, గౌరవం ఇవ్వాలని దేవరకొండ నియోజకవర్గ రిటైర్డ్ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్ర మౌళి అన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా దేవరకొండలోని మహాలక్ష్మీ వయో వృద్ధులకేంద్రంలోని వయోవృద్ధులను మంగళవారం సన్మానించారు. వివిధ ప్రాంతాలకు చెందిన వృద్ధులకు కేంద్రం నిర్వాహకురాలు సంధ్యారెడ్డి సేవలందించడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి శ్రీనివాస్, బుచ్చయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: వృద్ధుల దినోత్సవాన్ని చిట్యాలలోని ఠాగూర్ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులను సన్మానించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు భైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది పద్మ, నమ్ముల ఆనంద్‌కుమార్, షేక్ షమీం పాల్గొన్నారు.



దేవరకొండలో వయో వృద్ధులను సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

పౌష్టికాహారంతోనే ఆరోగ్యానికి మేలు

శాలిగౌరారం, అక్టోబరు 1: పౌష్టికాహారంతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి డాక్టర్ సూర్య శిల్ప అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పౌష్టికాహారాన్ని అందజేశారు. గర్భిణులు నెలనెలా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పౌష్టికాహార దాతలు మద్ది హరినాథ్ రెడ్డి, మద్ది వెంకట్ రెడ్డి -సునిత దంపతులు, పీహెచ్‌ఎస్ రాములమ్మ, సూపర్ వైజర్లు దయామణి, మరియా, సీనియర్ అసిస్టెంట్ కంచర్ల జగన్నాథరెడ్డి, లయన్స్ క్లబర్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్, వడ్లకొండ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

శాలిగౌరారం, అక్టోబరు 1: గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేకాధికారి చరితారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో మురుగు కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. నేటి నుంచి గ్రామ సభలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఏపీఎం గంగమ్మ, ఎంపీవో పద్మ పాల్గొన్నారు.

ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా కందాళ పాపిరెడ్డి

నకిరేకల్, అక్టోబరు 1: నకిరేకల్ ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాళ పాపిరెడ్డి ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. నకిరేకల్‌లోని ఏవీఎం పాఠశాలలో ఉపాధ్యాయులు, ట్రస్మా కార్యవర్గ సభ్యులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కనగల్, అక్టోబరు 1: మండలంలోని జీఎడవల్లి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో పదో తరగతి విద్యార్థిని సౌజన్య, తొమ్మిదో తరగతి విద్యార్థులు సౌమ్య, దీక్షిత, వీరబాబు, మేఘన, అండర్-14 విభాగంలో 9వ తరగతి విద్యార్థిని సుస్మిత ఎంపికైంది. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు నారాయణపేట జిల్లా కోస్గిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి, పీడీ కవిత తెలిపారు.

మాజీమంత్రి కేటీఆర్‌పై దాడి సరికాదు

శాలిగౌరారం, అక్టోబరు 1: హైదరాబాద్ నగరంలో హైడ్రా బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు, టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం సరికాదని బీఆర్‌ఎస్ సీనియర్ మామిడి సర్వయ్య అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కావాలని చాలా చోట్ల గొడవలు చేస్తున్నారన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే వారిని కేటీఆర్ పరామర్శించి వస్తుంటే కాంగ్రెస్ నాయకులు కావాలని దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు.

వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడాలి

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 1: వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా నాయకుడు మహ్మద్ గౌస్ కోరారు. పట్టణంలోని రాజీవ్‌భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని వక్ఫ్‌బోర్డు ఆస్తులను కొందరు అనుభవిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ బోర్డుకు నూతతన కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర చైర్మన్‌ను పత్రికాముఖంగా కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని కోరారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

నల్లగొండ రూరల్, అక్టోబరు 1: కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బుధవారం ఉదయం 11గంటలకు నల్లగొండ బస్టాండ్ సమీపంలోని సుభాష్ విగ్రహం జెండాను ఎగురవేయనున్నట్లు తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గొడకొండ్ల ఉచిత వైద్య పరీక్షలు

చింతపల్లి, అక్టోబరు 1: మండలంలోని గొడకొండ్ల గ్రామంలో కార్మిక శాఖ అధికారులు మంగళవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న లేబర్‌కార్డులు తీసుకోవడం ద్వారా బీమా వర్తిస్తుందని వారు తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

నార్కట్‌పల్లి, అక్టోబరు 1: మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారు చెర్వుగట్టు రెవెన్యూ శివారు పరిధిలోకి వచ్చే సర్వే నెంబర్ 280లో గల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల కింద పంపిణీ చేయాలని మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిగూడెంలో మంగళవారం జరిగిన పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో దండు రవి, నాగరాజు, శంకర్, భాష, సైదులు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు

గుర్రంపోడు, అక్టోబరు 1: కేంద్ర ప్రభుత్వం తీసుకున్న డిజిటల్ క్రాప్ సర్వేను క్లస్టర్‌లో ఒక ఏఈవో 5 నుంచి 10 గ్రామాలు, 8 నుంచి 18వేల ఎకరాలు సర్వే చేయడం సాధ్యం కాదని ఏఈవోలు అన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం విధులకు హాజరై నిరసన తెలిపారు. డీసీఎస్ సర్వే కొరకు గ్రామ స్థాయిలో సహాయకులు నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులకు సమస్యలు విన్నవించినా పరిష్కారం చూపకుండా ఏఈవోలపై డీసీఎస్ సర్వే కోసం ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సమీర్ పాషా, జితేందర్, శిరీష, లావణ్య, హఫీద తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి, అక్టోబరు 1 : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వాసవీ మాత ఆలయంలో దసరా సందర్భంగా నిర్వహించే నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య కోరారు. నవరా త్రి ఉత్సవాల పోస్టర్‌ను మంగళవారం ఆలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దాచేపల్ల నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, నీల లక్ష్మయ్య, రాచమల్ల నరసింహా, బూరుగు కుమార్, విఠల్, కాంశెట్టి శ్రీనివాస్, నీలా విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెగిపడిన 133 కేవీ విద్యుత్ లైన్ తీగలు

కొండమల్లేపల్లి, అక్టోబరు 1: మండకేంద్రంలో 133కేవీ విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఈ ఘటనలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఉపకేంద్రం నుంచి నాంపల్లికి విద్యుత్ సరఫరా చేసే 133 కేవీ విద్యుత్ లైన్ కొండమల్లేపల్లిలోని వినాయక్‌నగర్ కాలనీలోని ఇళ్ల మీదుగా వెళ్తోంది. మంగళవారం అకస్మాత్తుగా విద్యుత్ తీగలు తెగడిపడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవవడంతో పెను ప్రమాదం తప్పింది. కాలనీకి చెందిన రఘుమారెడ్డి ఇంట్లోని విద్యుత్ తీగలు, గృహోపకరణాలు కాలిపోయాయి.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



వేములపల్లి, అక్టోబరు 1: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వల్లపుదాసు వంశీ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం పరామర్శించారు. వంశీ మృతదేహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, మాలి కాంతారెడ్డి, పేరెల్లి నగేష్ పాల్గొన్నారు. అదేవిధంగా మాడ్గులపల్లి గ్రామానికి చెందిన అవిరెండ్ల శ్రీకాంత్ కుటుంబసభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు.

● మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి కృపయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ యల్లపల్లి లక్ష్మీవెంకటేష్ మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం, క్వింటా బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో తక్కెళ్లపల్లి ఏసు, మైసయ్య, లింగయ్య, దానయ్య, రవి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్స్ రాష్ట్ర నేతగా విజయ్‌భాస్కర్



కొండమల్లేపల్లి, అక్టోబరు 1: మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా విజయ్ భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.